క్లుప్తంగా

యోగాతో దీర్ఘకాల రుగ్మతలు దూరం



బాన్సువాడ రూరల్: ప్రత్యేక యోగా ఆసనాల ద్వారా దీర్ఘకాల రుగ్మతలను దూరం చేయవచ్చని బాన్సువాడ ఆయుష్ విభాగం యోగాచార్యులు శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన బాన్సువాడ పట్టణంలోని పలు కాలనీల్లో ప్రముఖుల , వ్యాపారులు, ఉద్యోగ, ఉపాధ్యాయుల ఇళ్లకు వెళ్లి యోగా ప్రాముఖ్యతను వివరించారు. ప్రత్యేక ప్రాణాయామ పద్ధతులతో వంశపారంపర్య అనారోగ్యాలను దూరం చేయవచ్చన్నారు.ఆనందమయ జీవితానికి కావలసినది ధారణ, ధ్యాన పద్ధతులేనని ఆయన అన్నారు. యోగా సాధనతో కలిగే సత్ఫలితాలను వివరించారు.

మోదీ పాలనలోనే దేశాభివృద్ధి



లింగంపేట(ఎల్లారెడ్డి): మోదీ పాలనలోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడుస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కృష్ణారెడ్డి అన్నారు. శనివారం ఆయన లింగంపేట మండల కేంద్రంలోని రామాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. మోదీ ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మోదీ ప్రభుత్వం-సంకల్ప సహకారం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. మోదీ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతికుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దత్తురాం, నాయకులు రాంచందర్, విష్ణు, శుభాష్, సురేష్‌గౌడ్, రవి, ఉదేష్, కిషన్, ప్రసాద్, చిరంజీవి, సత్యనారాయణ, పరమేశ్, ముకుందరెడ్డి, గణేష్, జయరాం తదితరులు పాల్గొన్నారు.

సైకిల్‌యాత్ర చేస్తున్న యువకుడికి సంఘీభావం



నస్రుల్లాబాద్: ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతిని ప్రభుత్వ సెలవుదినంగా ప్రకటించాలని సైకిల్ యాత్ర చేస్తున్న యువకుడికి దుర్కి గ్రామస్తులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సైకిల్ యాత్ర చేస్తున్న యువకుడు రాము మాట్లాడుతూ నారాయణ్ ఖేడ్ నుంచి కేదార్నాథ్ వరకు సైకిల్‌యాత్ర చేస్తున్నానని తెలిపారు. ప్రభుత్వం వెంటనే శివాజీ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యువకుడికి దుర్కి గ్రామస్తులు స్వాగతం పలికి సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు మైశయ్య, గ్రామస్తులు సిక్కి సురేష్,బాల్‌రాజ్,సుదర్శన్ తదితరులున్నారు.

వాహనాల తనిఖీ



లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని మెంగారం గ్రామ శివారులో శనివారం పోలీసులు వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలపై పెండింగ్ ఉన్న చాలన్‌లు రూ. 11,525 వసూలు చేసినట్లు ఎస్సై వెంకట్రావు తెలిపారు. అలాగే 21 వాహనాలకు జరిమానాలు విధించినట్లు ఆయన పేర్కొన్నారు. డ్రంక్‌అండ్ డ్రైవ్ ఒక కేసు నమోదు చేశామన్నారు. వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రయాణికులకు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మదన్‌లాల్, వసంత్, జావి, సిబ్బంది పాల్గొన్నారు.

వెల్లుట్ల గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక



ఎల్లారెడ్డిరూరల్ : ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా యామ సాయిలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు సాయిబాబా శనివారం తెలిపారు. గ్రామంలో నిర్వహించిన సమావేశంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాయిలు తదితరులున్నారు.

ఘనంగా బక్రీద్ పండుగ



దోమకొండలో బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్న ముస్లింలు



భిక్కనూరులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



చందాపూర్ ఈద్గా వద్ద ముస్లింలు



తాడ్వాయిలో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



బోర్లం ఈద్గాలో శుభాకాంక్షలు తెలుపుతున్న పోలీసులు



బాన్సువాడలో ఈద్ శుభాకాంక్షలు తెలుపుతున్న కాసుల బాలరాజ్

జిల్లా వ్యాప్తంగా బక్రీద్ (ఈద్-ఉల్-అధా) పండుగను శనివారం ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు. ఈద్గాల వద్ద సామూహిక ప్రార్థనలు చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. వివిధ పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. మత పెద్దలు పండుగ విశిష్టతను, ఇస్లాం నియమాలను వివరించారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీకి గంపక్కృష్ణ, కాంగ్రెస్ నాయకులు, పీసీసీ కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. - సాక్షి, నెట్‌వర్క్



ఎల్లారెడ్డిలో ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు



బాన్సువాడలో ప్రార్థన చేస్తున్న నాయకులు



పిట్లం ఈద్గా వద్ద ..



పిట్లంలో శుభాకాంక్షలు తెలుపుతున్న చిన్నారులు



సదాశివనగర్‌లో ఈద్గా వద్ద..



రాజంపేటలో ఈద్గా వద్ద...



పద్మాజీవాడిలో ప్రార్థన చేస్తున్న చిన్నారి



గోపాల్‌పేటలోని ఈద్గా వద్ద ..



మహమ్మద్ నగర్‌లో ఈద్గా వద్ద..



పెద్దకొడప్‌గల్‌లో ఈద్గా వద్ద..



షబ్బీర్ అలీకి శుభాకాంక్షలు తెలుపుతున్న గంప కృష్ణ



షబ్బీర్‌అలీకి ఈద్‌ముబారక్ చెబుతున్న ఇంద్రకరణ్‌రెడ్డి

నూతన వంతెన నిర్మించండి



విఠల్ తండా, లింగంపల్లి మధ్య రోడ్డులో వరదకు కూలిపోయిన వంతెన

పెద్దకొడప్‌గల్(జుక్కల్): మండలంలో విఠల్ వాడి తండా, లింగంపల్లి మధ్య రోడ్డులో నూతన వంతెన నిర్మించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. విఠల్ వాడి తండా నుంచి లింగంపల్లి, విఠల్ వాడి గ్రామాలకు వెళ్లే దారిలో 2006లో నిర్మించిన వంతెన గతేడాది కురిసిన భారీ వర్షాలకు కూలి పోయింది. వర్షాకాలంలో వంతెన దాటి వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నామని ఇరుగ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యే స్పందించి నూతన వంతెన నిర్మించాలని ఇరుగ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రమాదకరంగా మూల మలుపులు

పెద్దకొడప్‌గల్(జుక్కల్): మండలకేంద్రం నుంచి కాటేపల్లి గ్రామానికి వెళ్లే దారిలో మూలమలుపులు ప్రమాదకరంగా మారాయి. ఈదారిలో వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు మొలిచాయి. మూల మలుపుల వద్ద ఎలాంటి సూచిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి ముళ్ల పొదలను తొలగించి, సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.



పెద్దకొడప్‌గల్ నుంచి కాటేపల్లి గ్రామానికి వెళ్లే దారిలో ప్రమాదకరంగా ఉన్న మూల మలుపు

సంక్షిప్తం


గిరిజన బాలికల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

బాన్సువాడ రూరల్ : మండలంలోని కోనాపూర్-హన్మాజీపేట్ గిరిజన బాలికల గురుకుల కళాశాలలో 2025-26 విద్యాసంవత్సరానికి గానూ ఎంపీసీ విభాగంలో 25సీట్లు ఖాళీగా ఉన్నాయని ప్రిన్సిపల్ శ్యామలదేవి తెలిపారు. నస్రుల్లాబాద్ మండలం దుర్కిలో కొనసాగుతున్న కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు కొనసాగుతున్నాయన్నారు. ఎస్టీ బాలికలకు 20, ఓసీ 1, ఎస్సీ 1, అనాథలు 1, వికలాంగులకు 1, స్పోర్ట్స్ కోటాలో 1 చొప్పున 25సీట్లు ఎంపీసీ విభాగం ఇంగ్లిష్ మీడియంలో అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తి, అర్హతగల వారు కళాశాలలో ఒరిజినల్ సర్టిఫికెట్లతో స్పాట్ కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని కోరారు.

ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం ఇళ్లు నిర్మించుకోవాలి

తాడ్వాయి(ఎల్లారెడ్డి): ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్‌పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గం అధ్యక్షుడు గైని శివాజీ అన్నారు. ఆయన శనివారం తాడ్వాయి మండలంలోని సంగోజీవాడి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. లబ్ధిదారులు ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం నిర్మించుకోవాలని కోరారు. ఆయన వెంట నాయకులు, గ్రామపెద్దలు, యువకులు ఉన్నారు.

షెడ్డు నిర్మాణం పూర్తి



కామారెడ్డి అర్బన్: గత శాసనసభ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి పట్టణ పరిధిలోని దేవునిపల్లి మున్నూరుకాపు సంఘ భవనంపై రేకుల షెడ్డు నిర్మింపజేశారని సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ద్యావరి నరేష్, కాసర్ల రాజలింగం తెలిపారు. దాదాపు 500 గజాల షెడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసినందున ఎమ్మెల్యేకు మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. షెడ్డు సంఘాభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందన్నారు.

నిందితుడికి దేహశుద్ధి



కామారెడ్డి క్రైం: బైకును దొంగిలించేందుకు యత్నించిన యువకుడికి కాలనీవాసులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ ఘటన జిల్లా కేంద్రంలోని పంచముఖి హనుమాన్ కాలనీలో శనివారం సాయంత్రం జరిగింది. ఓ ఇంటి ముందు ఉంచిన బైకును గుర్తు తెలియని వ్యక్తి అపహరించేందుకు ప్రయత్నిస్తుండగా కాలనీ వాసులు గమనించి పట్టుకున్నారు. అతని వివరాలు అడిగితే పొంతనలేని సమాధానం ఇచ్చాడు. దీంతో దొంగగా భావించి దేహశుద్ధి చేశారు. అనంతరం పట్టణ పోలీసులకు అప్పగించారు.

నేటి చిత్రం

కోతుల బెడద నుంచి కాపాడండి



భిక్కనూరు: మండల కేంద్రంలో కోతుల బెడద తీవ్రంగా ఉంది. ఇళ్లలోకి కోతులు చొరబడి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. వీధుల్లో విచ్చలవిడిగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. చిన్నారులు, పెద్దలపై దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయి.

– బత్తుల భిక్షపతి, భిక్కనూరు

మాకు ఫొటో పంపండి

మీ ప్రాంతంలో నెలకొన్న సమస్యను, ఫొటోను మాకు వాట్సాప్‌లో పంపించండి. ప్రచురించి అధికారుల దృష్టికి తీసుకెళ్తాము. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాము.

కామారెడ్డి : 94942 60200
ఎల్లారెడ్డి : 97053 46576
బాన్సువాడ : 94402 11363
జుక్కల్ : 97053 46578

ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి



బోర్లంలో బడిబాట నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



బీబీపేటలో..



గండిమాసానిపేటలో..

బాన్సువాడరూరల్/బీబీపేట/ఎల్లారెడ్డి రూరల్/మద్నూర్/లింగంపేట/నాగిరెడ్డిపేట/పిట్లం : విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అన్నారు. శనివారం పాత బాన్సువాడలోని పలు వీధుల్లో కోనాబాన్సువాడ జెడ్పీహైస్కూల్ ప్రధానోపాధ్యాయులు విజయ్‌కుమార్ తిరిగి పాఠశాల గురించి ఇంటింటి ప్రచారం చేపట్టారు. బోర్లం జెడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు బోర్లంక్యాంపులో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. బీబీపేట మండల కేంద్రంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామేశ్వర్‌రెడ్డి బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఎల్లారెడ్డి, లింగంపేట, మద్నూర్, నాగిరెడ్డిపేట, పిట్లం మండలాల్లో ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు.



మద్నూర్‌లో..



లింగంపేటలో..



నాగిరెడ్డిపేటలో..



రాంపూర్‌లో ..

ఆధ్యాత్మికం

వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం చుట్టూ తిరుగుతూ చావ తీశారు.

సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయంలో..



మద్నూర్ : మండలంలోని సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయం శనివారం సందర్భంగా నూతన వధువరులతో, భక్తులతో సందడిగా మారింది. ఆలయ అర్చకులు విజయ్, అరవింద్ మహరాజ్‌లు ఆలయంలో పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు. మండల కేంద్రంలోని నడిమి హనుమాన్ ఆలయంలో భక్తులు హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. భక్తులు భజన, కీర్తనలు నిర్వహించారు.

11న సామూహిక సత్యనారాయణ వ్రతం

కామారెడ్డి అర్బన్: పట్టణ పరిధిలోని దేవునిపల్లి శ్రీరమా సత్యనారాయణ స్వామి ఆలయంలో జ్యేష్ఠ పౌర్ణమి సందర్భంగా ఈనెల 11న సామూహిక సత్యనారాయణ వ్రతం, అన్నప్రసాదం నిర్వహించనున్నట్టు ఆలయ ప్రతినిధి జి.వెంకట రమణ, అర్చకులు శ్రీనివాస్‌రావు తెలిపారు. వ్రతంలో పాల్గొనే జంటలు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు.

ఆలయ అభివృద్ధికి విరాళం



మాచారెడ్డి: మండలంలోని చుక్కాపూర్ లక్ష్మీనర్సింహస్వామి ఆలయ అభివృద్ధికి పాల్వంచ మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన రంగోళ్ల నర్సారెడ్డి-లత దంపతులు శనివారం రూ.10 వేలు విరాళం అందజేశారు. దాతలకు అర్చకులు స్వామివారి శేషవస్త్రాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కమలాకర్‌రెడ్డి, ఈవో శ్రీధర్‌రావు, అర్చకులు ఉన్నారు.